# అతిథి

*వేతిలో ఉన్న కాగితంలోని అడ్రస్‌ని చూసుకున్నాడు కృష్ణ.*

*తరవాత తలెత్తి ఆ ఇంటికేసి చూశాడు. తనకు కావాల్సిన ఇల్లు అదేనని నిశ్చయించుకున్నాక కాగితాన్ని జేబులో పెట్టుకుని ఎయిర్‌బేగ్ భుజాన తగిలించుకుని ఆ ఇంటివేపు అడుగులు వేశాడు.*

తలుపు దగ్గరికి చేరుకుని డోర్ బెల్ కోసం వెదికాడు. కన్పించ లేదు. సందేహిస్తూనే వేలివేళ్ళు మడిచి తలుపుమీద కొట్టాడు చిన్నగా.

కొద్దిసేపు ఎదురు చూశాడు లోపల్నుంచి ఏదైనా అలికిడి వినిపిస్తుందేమోనని. వినపడ లేదు. ఈసారి గట్టిగా తట్టాడు తలుపు మీద. క్షణం తర్వాత లోపల కదలిక వినిపించింది.

రెండడుగులు వెనక్కి జరిగి నిలబడ్డాడు కృష్ణ. నెమ్మదిగా తలుపు తెరుచుకుంది.

ముందుగా తెల్లటి చీర కన్పించింది. తర్వాత సుంద్రటి ముఖం.

కృష్ణ తడబడ్తూ అన్నాడు వెంటనే "నా పేరు కృష్ణ— రాజేశ్వరరావు గారు పంపిం చారు" చెప్పాడు.

ఓ క్షణం అతన్ని చూశాక పక్కకి జరిగి అన్నదామె "రండి— లోపలికి"

అతను లోపలికి అడుగువేశాడు.

"మీరు సుభద్ర గారు కదూ" అడిగాడు కృష్ణ.

ఆమె తల ఊపి, "కూర్చోండి" చెప్పి లోపలకు వెళ్ళి మంచినీళ్ళతో తిరిగివచ్చింది.

రాజేశ్వరరావు రాసి ఇచ్చిన లెటర్ ఆమె కందించి, తను మంచినీళ్ళ గ్లాస్ అందుకున్నాడు కృష్ణ.

ఆమె లెటర్ తీసుకుని లోపలికి వెళ్ళి పోయింది.

నీళ్ళు తాగి గ్లాస్ కిందపెట్టి పరిశీలనగా ఇల్లంతా చూశాడు కృష్ణ.

ఇల్లు పాతదిలా ఉంది. ఆస్‌బెస్టాస్ రేకులు ఉన్నాయి పైన. ముందు గది అందంగా ఉంది. అలంకరణ సామాగ్రి తక్కువగా ఉన్నా అలంకరించిన పద్ధతి గదికి ఓ అందాన్నిస్తోంది.

మూడు గదులున్నట్లున్నాయి ఇంట్లో.

అతనికి అంతకుముందు చూసిన సుభద్ర రూపం గుర్తుకు వచ్చింది.

ముప్ఫయి దాటి ఉండచ్చు వయసు. ముఖంలో ఓ రకమయిన గంభీరత కన్పి స్తొంది. శరీరంలోని అన్ని భాగాలు సరియైన నిష్పత్తిలో ఉండి మరోసారి ఆమెకేసి చూడాలన్పించేట్టు చేస్తున్నాయి.

తెల్లటి చీర నుదుట తిలకం లేకపోవడం మాత్రం— విపరీతమయిన లోటుగా కన్పిస్తు న్నాయి.

అతడికి రాజేశ్వరరావు చెప్పిన వివరాలు గుర్తుకు వచ్చాయి.

"సుభద్ర ప్రేమ వివాహం చేసుకుని బయటికొచ్చింది తన పుట్టింటి నుంచి. సవతి తల్లి పెట్టే బాధల నుంచి— గర్భదారిద్ర్యం నుండి భర్త ఆమెకు విముక్తి ప్రసాదించాడు. కానీ ఆ ఆనందం ఎక్కువ సేపు నిలవలేదు. ఓ రోడ్ ఆక్సిడెంట్‌లో అతడు చని పోయాడు. తిరిగి ఆమె పుట్టింటికి వెళ్ళలేక పోయింది. ఏకాకిగా భర్త మిగిల్చిన ఆ ఇంట్లోనే ఓ కుట్టుమిషన్‌తో కాలం వెళ్ళబుచ్చుతోంది. నిన్ను అక్కడికి పంపడంలో నా ఉద్దేశ్యం— నువ్విచ్చే కొద్దిపాటి డబ్బు ఆమెకి కొంత సహాయపడుతుందని."

కృష్ణ ఆలోచనలోంచి తేరుకున్నాడు— ఆమె టీ తీసుకుని రావడంతో. అందించిన కప్పు తీసుకొని సిప్ చేయసాగాడు. ఆమె కూడా టీ తాగుతూ అతడికి ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చుంది.

కొన్ని క్షణాల నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ చెప్పాడు కృష్ణ— "ఐయామ్ సారీ సుభద్ర గారూ! కానీ....." కొద్ది క్షణాలాగి చెప్పాడతను "నేను ఈ ఊరికి కొత్త. నిరుద్యోగిని నేను. నా మీద ఆధారపడిన వాళ్ళు చాలా మంది ఉన్నారు" మరికొద్ది సేపు ఆగాడతను.

"ఇన్నాళ్ళ్నా ఎలాగోలా గడిపాం. ఇప్పుడు ఓ గవర్నమెంటు ఉద్యోగానికి ఛాన్స్ వచ్చింది. రికమెండేషన్ లేనిదే ఉద్యోగం రాదు. రాజేశ్వరరావు గారికి తెల్సిన ఓ ఎమ్.ఎల్.ఏ. తో రికమెండేషన్ చేయించుకోవడానికి ఈ నగరానికి వచ్చాను నేను. హోటల్ ఖర్చు భరించలేనని చెప్పగానే, రాజేశ్వరరావు గారు మీ గురించి చెప్పి, అభ్యంతరం లేకపోతే ఇక్కడ పేయింగ్ గెస్ట్‌గా ఉండమన్నారు. సంతోషంగా ఒప్పుకున్నాను" చెప్పాడు కృష్ణ.

సుభద్ర చిన్నగా నవ్వింది. "రాజేశ్వరరావు గారు నాకు చాలా దూరపు బంధువు. మీరు నిరభ్యంతరంగా ఇక్కడ ఉండచ్చు" చెప్పిం దామె.

టీ తాగాక అతనికి పక్క గది చూపించిం దామె. ఆ గదిలోంచి తన వస్తువులను తీసి ముందుగదిలో ఉంచు కుంది.

కృష్ణ ఆ గదిలో సెటిల్ అయ్యాడు.

● ● ● ● ●

నాలుగు రోజులు గడిచాయి. ఈ నాలుగు రోజుల్లో సుభద్ర రూపం కృష్ణ గుండెల్లో రకరకాల భంగిమల్లో ముద్రితమయింది.

ఆమె మీద అతనికి వెర్రి ఆరాధనా భావం పుట్టింది. ఆమె శరీరంలోని ప్రతి వంపూ అతన్ని కవ్వించింది.

ఆమె నవ్వినా, మాట్లాడినా, చదువుతున్నా ఏ యాంగిల్‌లో ఉన్నా అతని రక్తం ఉరకలు వేయడం ప్రారంభించింది.

రాత్రిళ్ళు అతని కంటిమీద కునుకు కరువు అయింది. అనుక్షణం అతని ఆలోచ నల్లో ఆమే ఉండేది.

ఐదో రోజు ఆమె టైలరింగ్ సెంటర్‌కి వెళ్ళింది. అతను ఆ రోజు ఇంట్లోనే ఉండిపోయాడు. ఎమ్.ఎల్.ఏ. మర్నాడు

రమ్మని చెప్పడంతో.

బయట వర్షం మొదలయింది. కొద్దిసేపటిలోనే ఊపందుకుంది.

సాయంత్రం నాలుగ్గంటలకి తలుపు చప్పుడయింది. అతను తలుపు తెరిచాడు. వర్షం ఇంకా పడుతూనే ఉంది.

ఆ వర్షంలో తడిసిన సుభద్ర లోపలికి వచ్చింది.

ఆమెని చూసిన అతని ఊపిరి ఆగిపోయినట్లనిపించింది.

తెల్లటి చీర వంటిని పూర్తిగా అతుక్కుపోయి ఉంది. ఆమె వంట్లోని ప్రతీ భాగం త్రీ—డీలో కన్పించసాగింది అతనికి.

నోట మాటరాక చూస్తూ నిలబడిపోయిన అతను ఆమె మాటలతో లోకంలోకి వచ్చాడు.

"మీరు గదిలోకి వెళ్తే నేను బట్టలు మార్చుకుంటాను'' చెప్పిందామె.

"......ఐ యాం సారీ......'' తన ప్రవర్తనకి సిగ్గుపడుతూ అతను గదిలోకి వెళ్ళి తలుపు వేసుకున్నాడు.

తలుపు బోల్ట్ పెడుతుండగా ఉన్నట్లుండి అతని రక్తప్రసరణ హెచ్చింది. గుండె వేగంగా కొట్టుకోసాగింది. ఆ తలుపుకి ఉన్న ఓ రంధ్రం అతనికి కంటపడడంతో.

ఒక్క క్షణం తీవ్రమయిన ఉద్రేకం అతన్ని ఊపేసింది.

తప్పా? ఒప్పా?

తప్పు— సంస్కారం!

ఒప్పు— కోరిక!

కోరిక గెల్చింది.

అతడు ఆ రంధ్రంలోంచి అవతలికి చూశాడు.

ఆమె అటువేపు తిరిగి బట్టలు మార్చుకుంటోంది.

తలుపుకి రంధ్రం ఉన్నట్లు ఆమెకి తెలుసా?

విశాలమయిన వీపు అతని కంట బడింది. తెల్లటి శరీరం మీద నీటి బిందువులు మెరిసిపోతున్నాయి

రెండు నిముషాల తర్వాత అతను పక్కకి జరిగాడు ఆమె వస్త్రధారణ పూర్తి కావడంతో.

● ● ● ● ●

వంటింట్లోనూ— కృష్ణ గదిలోనూ రూఫ్ నుండి నీళ్ళు పడడంతో ఆ రాత్రి ఇద్దరూ ముందు గదిలో పడుకున్నారు.

ఓ అడుగు మాత్రమే ఖాళీ ఉంది ఇద్దరి మంచాల మధ్య.


ఎందుకో ఆ రోజు ఆమెలో గంభీరత పాలు తగ్గింది. కలివిడిగా మాట్లాడిందామె. కానీ కృష్ణ, సరిగ్గా మాట్లాడలేకపోయాడు.

రాత్రి పదిన్నర ప్రాంతంలో ఆమె నిద్రలోకి జారుకుంది.

మనసునీ— శరీరాన్నీ ఉక్కిరి బిక్కిరి చేస్తూ అతనిలోని కోర్కె తీవ్రరూపం దాల్చింది.

గంటన్నర పాటు అతడు ఎటూ నిర్ణయించుకోలేకపోయాడు.

చివరికి మంచం మీద నుండి లేచాడు. అదురుతున్న గుండెలతో ఆమె పక్కన పడుకున్నాడు. ఆమె ఆదమరిచి నిద్రపోతోంది — వెల్లకిల్లి. అతడు ఆమె మీద చెయ్యివేశాడు. నెమ్మదిగా తన ముఖాన్ని ఆమె ముఖానికి చేరువ చేశాడు. వడగాల్పులా ఉంది



# మన్నాటి

ఆమె ఊపిరి.

తన పెదాలతో ఆమె పెదాలను తగిలాడు.

చటుక్కున కళ్ళు తెరిచిందామె. అతన్ని తోసేసింది.

"ప్లీజ్......" అన్నాడతను దీనంగా.

అతని చెంప ఛెళ్ళు మంది.

● ● ● ● ●

మర్నాడు ఆమె ముందు తల ఎత్తలేక పోయాడతను. త్వరత్వరగా కాలకృత్యాలు ముగించుకొని బ్రేక్‌ఫాస్ట్ కూడా చేయకుండా బయటపడ్డాడు. మధ్యాహ్నం మూడు గంటలకి ఎమ్.ఎల్.ఏ. ఇంటికి చేరుకున్నాడు.

అతనికోసం ఎదురుచూస్తూ సోఫాలో కూర్చున్నాడు కృష్ణ.

పది నిమిషాల తరవాత గాజుల చప్పుడుకి తలెత్తి చూశాడు. షాక్ తగిలినట్లయిందతనికి.

పూర్తి మేకప్‌లో ఆ ఇంట్లోంచి నడిచి బయటికి వెళ్ళిపోతోంది సుభద్ర.

అతడా వేపు చూస్తూండగానే— వెనక నుండి చిన్న దగ్గు విన్పించి తిరిగి చూశాడతను.

ఎమ్.ఎల్.ఏ. గారున్నారక్కడ. చిర్నవ్వు నవ్వాడాయన.

"కృష్ణకుమార్ కదూ నువ్వు" అడిగాడాయన.

"అవునండీ. మొన్న వచ్చాను" చెప్పాడు కృష్ణ.

"ఇంక నువ్వు మీ ఊరెళ్ళిపో కృష్ణా! అపాయింట్‌మెంట్ ఆర్డర్ ఇంటికే వస్తుంది" చెప్పాడతను.

"థాంక్యూ సర్" సంతోషంగా చెప్పాడు కృష్ణ.

ఎమ్.ఎల్.ఏ. నవ్వి అన్నాడు— "ఇందులో కృతజ్ఞతలు చెప్పడానికేముంది. అద్భుతమయిన రికమెండేషన్ తెచ్చావు నా దగ్గరికి."

కృష్ణ అర్థం కానట్లు చూశాడు.

"అదే... సుభద్ర......"

కృష్ణ కింకేమీ విన్పించలేదు.

● ● ● ● ●

"ఎందుకు చేశావిలా" కోపంతో అతని ముక్కుపుటాలు అదురుతున్నాయి.

"ఏం చేశాను" తాపీగా అడిగింది సుభద్ర.

"నా కోసం నీ నీతి నెందుకు అమ్మాల్సొచ్చింది."

"నీ కోసం కొత్తగా ఏమీ చేయలేదు" మెల్లగా అందామె "ప్రస్తుతం నా వృత్తి అదే."

వేయి వోల్టుల షాక్ కొట్టినట్లుండిపోయాడతను.

చాలా సేపటికి తేరుకున్నాడతను. "మరి — నేను నిన్ను కోరుకున్నపుడు ఎందుకు ఒప్పుకోలేదు."

ఆమె అతనికేసి ఓ సారి చూసింది "కృష్ణా!" క్షణం ఆగి అందామె— "వయసు చాలా చెడ్డది. ఈ వయసులో కోరిక సహజం. దాని కోసం అడ్డదారులు మాత్రం ఆరోగ్యకరం కాదు. నేనేమిటో నాకు తెల్సు. నువ్వేమిటో నాకు తెల్సు. సెక్స్‌లో ఎప్పుడూ స్వేచ్ఛ ఉండాలి. కొత్తదనం ఉండాలి. శృంగారం అధికారికంగా తాజాగా జరగాలి. నా లాంటి దానితో నువ్వు కలిస్తే నీకు పరిపూర్ణ ఆనందం దొరకదు. కేవలం అనుభవం మాత్రమే దక్కుతుంది. మొదటిసారిగా జీవితంలో మొట్టమొదటిసారిగా జరిపే శృంగారం మల్లెపూల మధ్య జీవిత భాగస్వామితో మొదటిరాత్రి జరిగితేనే బావుంటుంది— నా లాంటి వేశ్యతో కాదు. అందుకే ఒప్పుకోలేదు."

అతడు కుర్చీలో కూర్చుండిపోయాడు. చాలాసేపు— ఆలోచిస్తూ, ఉన్నట్లుండి స్థిరంగా అన్నాడతను "నేను నిన్ను పెళ్ళి చేసుకుంటాను."

ఆమె అతనికేసి చిర్నవ్వుతో చూసింది "నా కిష్టం లేదు" చెప్పింది.

"ఎందుకు?"

"నీ జీవితం ఇంకా మొదలు కాలేదు. నా జీవితం అయిపోవచ్చింది"

"మనిద్దరికీ ఐదేళ్ళకంటే ఎక్కువ తేడా లేదు వయసులో" చెప్పాడతను.

"జీవితం వయసు కాదు— అనుభవం"

కొన్ని క్షణాల తర్వాత అతడామె పాదాలను స్పృశించాడు చేతుల్తో.


రూ. 1,50,000 విలువైన బహుమతులు పొందండి
(ఎంట్రీ ఫీజు లేదు)



| | | |
|---|---|---|
| 9 | 8 | 13 |
| 14 | 10 | 6 |
| 7 | 12 | 11 |

మొదటి బహుమతి బజాజ్ స్కూటర్ లేదా వి.సి.ఆర్. కన్సొలేషన్ బహుమతులు: కలర్ టి.వి. రూ. 800 లకు లేదా జపాన్ మోడల్ 'నేషనల్ టూ ఇన్ వన్' రూ. 500 లకు చైన్ లింక్ పథకం క్రింద.

ఒక పోస్టు కార్డుపై ఇక్కడ చూపినట్లు 9 గళ్ళను గీయండి. 7 నుంచి 15 వరకు అంకెలను ఉపయోగిస్తూ ఎటు కూడినా 33 వచ్చేటట్లుగా గళ్ళు నింపండి. ఒక అంకెను ఒకసారి మాత్రమే ఉపయోగించాలి. మీ ఎంట్రీలను ఆర్డినరీ పోస్టులో 10 రోజుల్లో పంపండి. మొదట వచ్చిన ఎంట్రీలకు 'ఫోటోగ్రాఫిక్' కెమెరా ఉచితం.

| | | |
|---|---|---|
| | | 14 |
| | 11 | |
| 8 | | |

**NATIONAL AGENCIES (W-12)** Post Box No: 4926, S.J. Encl, NEW DELHI- 110 029